
కాశీబుగ్గ బస్టాండ్ వద్ద సీఐటీయూ జెండా ఎగురవేస్తున్న కార్మికులు


కంచిలి: బూరగాంలో నినాదాలు చేస్తున్న కార్మికులు


వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవులో నినాదాలు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు


మందస: హరిపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ఘనంగా మేడే వేడుకలు

మందస: మండలంలోని హరిపురం, అంబుగాం, మందసల్లో మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాలకుల దోపిడీపై కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక రంగం సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలన్నారు. ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించాయని ధ్వజమెత్తారు. అంతకుముందు ఎర్ర జెండాలను ఎగురవేసి, ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల సమన్వయకర్త వి.వి.రమణమూర్తి, మార్పు ట్రస్టు అధ్యక్షుడు మట్ట ఖగేశ్వరరావు, సీఐటీయూ, ప్రజాసంఘాల నాయకులు పి.దేవేంద్ర, కె.కేశవరావు, ఆర్.దిలీప్‌కుమార్, మట్ట ధర్మారావు, నల్ల షణ్ముఖరావు, పత్రి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పట్టణంలో కార్మికులు నినదించారు. వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులంతా ర్యాలీ నిర్వహించారు. అలాగే కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మిక సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు.


సోంపేట: మేడే వేడుకల్లో పాల్గొన్న సహాయ కార్మికాధికారి సూర్యనారాయణ


టెక్కలి: కార్మిక చట్టాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వజ్రపుకొత్తూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్న కార్మికుల హక్కులను పరిరక్షించాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఎన్.మోహన్‌రావు, ప్రజా సంఘ నాయకుడు బి.ఆనందరావు పిలుపునిచ్చారు. మండలంలోని నగరంపల్లి, నువ్వలరేవు, గల్లి, కాశీనగర్ గ్రామాల్లో మేడే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బి.రామకృష్ణ, డి.భాస్కరరావు, ఎస్.చంద్రయ్య, ఎస్.బైరాగి, బి.చామంతి తదితరులు పాల్గొన్నారు.


కాశీబుగ్గ: మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు ఆధ్వర్యంలో కార్మికుల ర్యాలీ

సోంపేట: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ కార్మికాధికారి పి.సూర్యనారాయణ సూచించారు. మండలంలోని బారువ గ్రామంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ ప్రతినిధులు పొందర సతీష్, పొందర చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: మండలంలోని కంచిలి, బూరగాం గ్రామాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో కార్మిక సంఘ ప్రతినిధులు కృష్ణారావు, చిన్నయ్య, రాజు, పిట్ట కృష్ణారావు, సోమేష్, రఘు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి పలు కార్మిక సంఘాలు మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జీడి కార్మికులు, మెకానిక్‌లు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో, రైస్ మిల్లర్స్ తదితర కార్మిక సంఘాల సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు.


కాశీబుగ్గ: కోసంగిపురం వద్ద భవన నిర్మాణ కార్మికుల కార్యక్రమం


మందస: సీఐటీయూ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం


కాశీబుగ్గ: దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కార్మికుల బైకు ర్యాలీ


టెక్కలి: టెక్కలి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రజాసంఘాలు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కోటబొమ్మాళి: దివ్యాంగురాలి సమస్యలు వింటున్న ఎమ్మెల్సీ దువ్వాడ

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- చీపుర్లపాడులో గడప గడపకూ మన ప్రభుత్వం

కోటబొమ్మాళి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చీపుర్లపాడులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలతో సమీక్ష సమావేశాన్ని జోరు వానలో నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని సమస్యలపై చర్చించారు. అనంతరం పంచాయతీ అనుబంధ గ్రామమైన కన్నేవలప గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీవో నిశ్చల, మండల ఇంజినీర్ లతాశ్రీ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కావ్యశ్రీ, సర్పంచ్‌లు నేతింటి అప్పలస్వామి, నూక సత్యరాజ్, సుంకరి జనార్ధన, గెడ్డవలస నాగభూషణరావు, అల్లు కల్యాణి, వాన ఆదినారాయణ, రెడ్డి లక్ష్మణ, తర్ర కామినాయుడు, బమ్మిడి శ్రీనివాస్, అక్కురాడ సురేష్, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచు, పీఏసీఎస్ చైర్మన్ బాడాన మురళి తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని చూసి, అండగా నిలవాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోరారు. మండలంలోని ఉయ్యాలపేటలో సర్పంచ్ దీర్ఘాశి కృష్ణారావు అధ్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో బొంగి హనుమంతురావు, బాలక మధు, యర్ర చక్రవర్తి, జడ్యాడ జయరాం, తమిరె ఫాల్గుణరావు, మాదిన గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న దువ్వాడ

సంతబొమ్మాళి: మండలంలోని కోటపాడు గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి దర్శించుకున్నారు. వారితో పాటు పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ పి.తులసమ్మ, సర్పంచ్ కె.ఇందిర, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.రామ్మోహన్‌రావు, కోత సతీష్, మార్పు నాగభూషణరావు, యర్ర చక్రవర్తి తదితరులు ఉన్నారు.

కల్యాణం.. కమనీయం


నందిగాం: స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


కవిటి: సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నందిగాం: మండలంలోని పెంటూరులో ఉన్న వేంకటేశ్వరస్వామి గుడిలో స్వామివారి కల్యాణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త బొడ్డ జనార్ధనరావు ఆధ్వర్యంలో గోపీ సంబాళ వెంకటదాసు కూర్మాచార్యులు, ఆలయ అర్చకులు రవిరామాచార్యులు స్వామివారికి నవకలశ స్నపనం, పంచామృతాభిషేకం, సాయంత్రం కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారిని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, కురమాన బాలకృష్ణారావు, అంబోడి విష్ణు, చిన్ని జోగారావు, అట్టాడ ఠాగూర్, వెంకటప్పల నాయుడు, బలిడే గోవిందరావు, గున్న జగన్మోహనరావు తదితరులు దర్శించుకున్నారు.

కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ కోదండ రామాలయం, కవిటి పట్టాభి రామాలయంలో దివ్యతిరుక్కల్యాణోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా బ్రహ్మపురానికి చెందిన వేదపండితులచే ప్రగడపుట్టుగ రామాలయం కమిటీ పెద్దలు బల్లెడ ఎర్రప్ప, విజయలక్ష్మి దంపతులతో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఉదయం విశ్వక్సేన పూజ, మృత్యు సంగ్రహణం, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని బెండి గ్రామానికి చెందిన చోళ్ల మల్లేశ్వరరావు శ్రీకాకుళంలోని కిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. దీంతో అతనికి మే నెలలో మంజూరైన పింఛన్ డబ్బులను వలంటీర్ సీహెచ్ సంతోషి ఆస్పత్రికి వెళ్లి సోమవారం అందించింది. ఆమెను గ్రామస్తులు అభినందించారు.


ఆస్పత్రిలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సంతోషి

సబ్ కలెక్టర్ స్పందనకు 13 వినతులు

టెక్కలి: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనాధికారి పద్మావతి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. టెక్కలి మండలం రావివలస మెట్‌కోర్ ఫెర్రో ఎల్లాయ్స్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అక్కడ పనిచేస్తున్న కార్మికులు విన్నవించారు.

తన భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మెళియాపుట్టి మండలం దబ్బగూడ గ్రామానికి చెందిన బాద మాధవి కోరారు. పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని టెక్కలికి చెందిన పందిరి సుభద్ర విన్నవించారు. డివిజన్ కేంద్రమైన టెక్కలిలో బహిరంగ మరుగుదొడ్లు నిర్మాణం చేయాలని లింగరాజు వినతి పత్రం అందజేశారు. తన భర్త మరణంతో కుటుంబ పోషణ కష్టతరంగా ఉందని, తమకు వైఎస్సార్ బీమాతో పాటు ప్రభుత్వ పథకాలు అందజేయాలని కోటబొమ్మాళి మండలం చిన్నసాన గ్రామానికి చెందిన దుండంగి గౌరమ్మ విన్నవించారు.

భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత సంబరాలు


తోటమ్మ తల్లి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని తీరప్రాంత గ్రామం సీహెచ్ కపాసుకుద్దిలో గ్రామదేవత తోటమ్మ తల్లి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం కాళీమాత వేషధారణలు ఆకట్టున్నాయి. అలాగే అధిక సంఖ్యలో భక్తులు గ్రామానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

యువజన సంఘాల పాత్ర కీలకం

వజ్రపుకొత్తూరు రూరల్: గ్రామాల అభివృద్ధిలో యువజన సంఘాల పాత్ర కీలకమని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఈశ్వరరావు, షైనింగ్ స్టార్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు చిత్రాడ మహేష్ అన్నారు. మండలంలోని గరుడభద్రలో సంఘం వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల అభివృద్ధిలో యువజన సంఘాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి జి.నగేష్, వై.జోగారావు, అనందరావు, పి.భీమారావు, వై.మన్మథ, గ్రామ సంఘం అధ్యక్షుడు వై.ధర్మారావు, బి.రాజేష్, వల్లభరావు, దినేష్, సూరిబాబు, కె.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

మందస: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని ఎస్ఐ ఎనుకోటి రవికుమార్ అన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పోలీసుస్టేషన్ ఆవరణలో సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమన్నారు. కృషి, పట్టుదల, అంకితభావంతో చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శేఖరరావు, హెచ్‌సీ గవరయ్య, ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఐ రవికుమార్

సమీకృత వ్యవసాయంతో లాభాలు

వజ్రపుకొత్తూరు: సమీకృత వ్యవసాయంతో అధిక లాభాలు సాధించగలమని డీపీఎం ఎల్.హెచ్.నారాయణరావు, హెచ్‌డీ శ్రీనివాస్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సమీకృత వ్యవసాయంపై శిక్షణ, అవగాహన కార్యక్రమాలు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ కుటుంబానికి 5 నుంచి 10 వ్యవసాయ, అనుబంధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. 250–300 కుటుంబాలను ఐఎఫ్‌సీ క్లస్టర్‌గా ఎంపిక చేసి ఆదర్శంగా నిలబెట్టాలని సూచించారు. బాతుపురం, బైపల్లి గ్రామాల్లో ఎఫ్‌పీవో ద్వారా సమీకృత వ్యవసాయం చేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఎం జంబావతి తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న డీపీఎం నారాయణరావు

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో సోమవారం నుంచి వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పలాస మైదానంలో టెన్నీ కాయిట్, ఖో–ఖో, కాశీబుగ్గ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో బ్యాడ్మింటన్ శిబిరాలు ప్రారంభించారు. నెల రోజుల పాటు శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జి.జోగారావు, హెచ్‌ఎం డి.తులసీరావు, క్రీడా ప్రోత్సాహకులు మల్లా భద్రయ్య, బద్రి గోపాల్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎల్.శ్రీనివాసరావు, బ్యాడ్మింటన్ సంఘ ప్రతినిధులు మూల మల్లిఖార్జునరావు, చల్లా రమేష్, శిక్షకులు తవిటయ్య, రామారావు, పద్మలోచన, గజేంద్ర, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


బాడ్మింటన్ శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

నవధాన్యాల సాగుతో భూసారం

పలాస: నవధాన్యాలు సాగు చేయడం వలన భూసారం పెరుగుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ అన్నారు. మండలంలోని మోదుగులపుట్టిలో ప్రకృతి వ్యవసాయ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. అలాగే పీఎండీఎస్ కిట్లను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎస్‌డీఏ నాగరాజు, యు.సనత్‌కుమార్, కె.పాపారావు, ఎ.షణ్ముఖరావు, నారాయణరావు, కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.


ప్రకృతి వ్యవసాయ కిట్లును అందజేస్తున్న అధికారులు

సంక్షిప్తంగా..

పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించాలి


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: గ్రామ పంచాయతీల అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో కె.రామారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీ బి.రాజేశ్వరరావు నేతృత్వంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామ వలంటీర్ల ద్వారా సిటిజన్ ఔట్ రీచ్ సర్వే చేయించాలని, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ప్లస్ వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను శతశాతం వసూలు చేయాలని, వేసవిలో గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

ఆర్థిక సాయం అందజేత

టెక్కలి రూరల్: మండలంలోని కిట్టాలపాడు గ్రామానికి చెందిన బోట్సాలి అప్పారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న నర్సింగపల్లి రాంబాబు చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు షన్ముఖరావు ఆ నిరుపేద కుటుంబానికి తన వంతుగా రూ.5 వేల ఆర్థిక సాయం సోమవారం అందించారు. ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

తరగతులు నిర్వహిస్తే చర్యలు

టెక్కలి: వేసవి సెలవుల నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవని టెక్కలి ఉప విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని సూచించారు.

వీవోఏలకు శిక్షణ

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు సంబంధించి సీబీవో పుస్తక నిర్వాహణ, ఆవశ్యకత, డిజిటలీకరణ, ఎస్‌హెచ్‌జీల బలోపేతంపై వీవోఏలకు శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం సనపల ప్రసాదరావు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా లోకోస్ యాప్‌లో నమోదు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ట్యాంకర్‌తో మంచినీటి సరఫరా


ట్యాంకర్‌తో నీటి సరఫరా చేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 31 వార్డులకు ట్యాంకర్లతో మంచి నీటి సరఫరాను మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, నాయకులు గూన మన్మథరావు, ఏతఉ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తీరప్రాంత అభివృద్ధికి కృషి


బారువ తీరప్రాంతాన్ని పరిశీలిస్తున్న శ్యాంప్రసాద్ రెడ్డి తదితరులు

సోంపేట: నియోజకవర్గంలోని తీరప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని బారువ తీరప్రాంతాన్ని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావుతో కలిసి సోమవారం పరిశీలించారు. కవిటి, సోంపేట తీర ప్రాంతాల్లో జెట్టీల నిర్మాణం, బారువ బీచ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం దృష్టికి పలు విన్నపాలు తీసుకెళ్తామన్నారు. ఆయనతో పాటు ఉప సర్పంచ్ రాజు తదితరులు ఉన్నారు.

ఎస్ఐగా రమేష్


బాధ్యతలు స్వీకరిస్తున్న రమేష్

ఇచ్ఛాపురం రూరల్: ఎస్పీ ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం రూరల్ ఎస్ఐగా వి.రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన కె.రామకృష్ణ సస్పెన్షన్‌కు గురవ్వగా, ఆయన స్థానంలో శ్రీకాకుళం స్పెషల్ బ్రాంచిలో విధులు నిర్వహించిన రమేష్ విధుల్లో చేరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


హేమరాజును పార్టీలోకి ఆహ్వానిసుస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: మామిడిపల్లి పంచాయతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ సూచించారు. పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన రైతు గేదెల హేమరాజు వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. ఆయనను పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీ దున్న మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీతోత్సవం


అలరిస్తున్న బంకుపల్లి విద్యాసాగర్ బృందం

కవిటి: మండల కేంద్రంలోని పట్టాభిరామ కళా పీఠంలో వైశాఖ మాస సంగీతోత్సవం సోమవారం ప్రారంభమైంది. ప్రతిఏటా అన్నమాచార్య, త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో భాగంగా వైశాఖ మాస సంగీతోత్సవ్ పేరిట సంగీత కచేరీలు నిర్వహించడం జరుగుతోంది. దీనిలో భాగంగా తొలిరోజు నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాల మ్యూజిక్ లెక్చరర్ బంకుపల్లి విద్యాసాగర్ శాస్త్రీయ సంగీత గాత్ర కచేరీ ఆద్యంతం అలరించింది. కచేరీకి దుంపల ఈశ్వరరావు వయోలీన్, పండి తిరుపతిరావు మృదంగం, బి.శ్రీనివాసశర్మ ఘటం, అట్టాడ కవిరాజు కంజిర, ఆరంగి వెంకటరావు మోర్సింగ్‌తో వాయిద్య సహకారం అందించారు. అంతకుముందు ఉత్సవాలను ఆలయ అనువంశిక ధర్మకర్తలు బెందాళం నారాయణమూర్తి, కామరాజు సోదరులు లాంఛనంగా ప్రారంభించారు.

లొద్దపుట్టిలో సమగ్ర భూసర్వే


రైతుల సమక్షంలో సర్వే చేస్తున్న అధికారులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని లొద్దపుట్టి పంచాయతీ అయ్యవారిపేటలో సోమవారం సమగ్ర భూసర్వే నిర్వహించారు. దశాబ్దాలుగా సమస్యాత్మకంగా ఉన్నటువంటి భూ సరిహద్దు వివాదాలకు సర్వేతో చెక్ పడుతుందని అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఆశి దాలయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్కయ్యవలసలో చోరీ

కోటబొమ్మాళి: మండలంలోని అక్కయ్యవలస గ్రామంలో చోరీ జరిగింది. చల్ల చిన్నమ్మడుకు చెందిన నాలుగు తులాల బంగారం, రూ.70 వేల నగదు అపహరణకు గురైందని బాధితురాలు సోమవారం ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు తన తల్లి అమ్మన్నతో కలిసి ఒకే ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఏప్రిల్ 17న నాలుగు తులాల బంగారు గొలుసు, రూ.70 వేలు బీరువాలో పెట్టారు. అనంతరం ఏప్రిల్ 25న బీరువా తెరిచి చూడగా బంగారం, డబ్బు కనిపించలేదు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ మహ్మద్ అలీ తెలిపారు.